

# సహజీవనం

పొన్నాడ సత్యప్రకాశరావు

**"నో... నేనొప్పుకోను... అసలు ఏమనుకొంటున్నాడు వాడు? వాడికి పూర్తి స్వేచ్ఛ నిచ్చింది... ఆడింది ఆటగా పాడింది పాటగా పెంచింది చెడి పోవడానికి కాదు. సాధారణంగా ఏ తండ్రీ ఇవ్వని సలహాలు, ప్రోత్సాహం ఇచ్చాను. నేను ప్రేమించిన పిల్లను చేసుకోవడానికి మా నాన్నగారు ఒప్పుకోకపోతే ప్రేమను చంపుకొని ఆయన మాట ప్రకారం మేనమామ కూతురు ఆదిలక్ష్మిని చేసుకొన్నాను.**

మొదట్లో బాధపడినా ఆ తరువాత మర్చిపోయి ఆదిలక్ష్మితో సంసారాన్ని, హాయిగానే గడుపుతున్నాగా. అయితే ప్రేమ విషయంలో మనసు చంపుకోవలసి వచ్చినప్పుడే ఓ నిర్ణయం తీసుకొన్నా. అదేమిటంటే నా పిల్లలకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని, వారెవరినైనా ప్రేమించానంటే అవతలవారి పెద్దలు ఒప్పుకోకపోయినా దగ్గరుండి వారి ప్రేమను పండించాలని... అలాగే పెంచాను. మా నాన్నగారు అనేవారు 'ఏరా పిల్లలను మరీ అంతగా నెత్తికెక్కించుకొంటున్నావు. చెడిపోతార్రా' అని. మరీ అంత ముద్దు పనికి రాదు. భయభక్తులలో ఉంచాలనేవారు. ఆయన అలాగే పెరిగారు. తాతయ్యతో నాన్నగారు మాట్లాడటం అసలు నేను చూడలేదు. మరీ అంతగా కాకపోయినా నన్నూ అలాగే పెంచారు. ఏది కావాలన్నా అమ్మకు చెప్పుకోవడమే. తండ్రితో చర్చించడం అనే సందర్భమే ఉండేది కాదు వెనుకటి తరాలలో. తండ్రి అంటే భక్తి మాట ఏమిటో గాని 'భయం' మాత్రం ఉండేది. గౌరవం ఉండేది. కానీ అది 'భయం' లోంచి పుట్టుకొచ్చేది. అభిమానంలోంచి పుట్టినది కాదు. అలా అని అభిమానం ఉండేది కాదు అని చెప్పలేం కాని 'భయం' డామినేట్ చేసేది.

అప్పట్లో ముప్ఫై అయిదు సంవత్సరాల క్రితం నేను బి.ఏ. ఫైనల్ ఇయర్‌లో ఉన్నప్పుడు పరిచయం అయింది కాత్యాయని. ఆమె కూడా బి.ఏనే. కాని వేరే కాలేజీ. ఇంటర్ కాలేజీ వృక్తృత్వ పోటీలు జరిగినప్పుడు 'ప్రేమ వివాహాలు' అనే అంశం మీద డిబేట్ జరిగినప్పుడు నేను ఫస్ట్ వచ్చాను. ఆమే సెకెండ్. అలా పరిచయం. అది ప్రేమకు దారి తీసింది. నా మేనమామ కూతురు ఆదిలక్ష్మి నాక్కాబోయే పెళ్ళాం అని బంధువుల్లో అనుకొంటూ ఉండటం తెలుసు గానీ నాకు ఆమె పై ఎటువంటి 'ఇదీ' ఉండేది కాదు. కాత్యాయని పరిచయమాయ్యక అసలు ఆ

విషయాన్నే మరచిపోయాను. నాకు ఉద్యోగం రాగానే పెళ్ళి సంగతి మాట్లాడటానికి మామయ్య ఇంటికి వచ్చారు. నాకిష్టం లేదని నాన్నగారికి చెప్పమని అమ్మతో చెప్పేశాను. నాన్నగారితో చెప్పే ధైర్యం లేదు. పైగా ఆయన ఆ ప్రస్తావన కూడా తీసుకు రాలేదెప్పుడూ. ఆయన కదిపితే చెబుదాంలే అనుకొన్నా. అదే కొంప ముంచింది. కొన్ని నెలల తరువాత ఓ రోజు నాన్నగారు ''వచ్చే నెలలో ఓ పదిరోజులు సెలవు పెట్టరా. ఆదిలక్ష్మితో నీ పెళ్ళి'' అన్నారు. ''పెళ్ళా... అదేమిటీ... నాకు ఒక్క మాటయినా చెప్పలేదు... నాకిష్టంలేదు'' అంటూ అరిచాను. కాత్యాయని విషయం చెప్పాను. ''ఠాట్ వీల్లేదు. నేను మాట ఇచ్చేసాను. ముహూర్తాలు కూడా పెట్టేసుకొన్నాం. అయినా ముందునుంచీ అనుకొంటున్నదేగా. నన్ను అడిగి మా నాన్న నా పెళ్ళి చెయ్యలేదు. ఇప్పుడు మాట మార్చే అవకాశం లేదు. ఆదిలక్ష్మి నీ పెళ్ళాం. కాత్యాయని కాదు'' అని తెగేసి చెప్పేసారు. నేను అరిచాను... గొణిగాను. అలిగాను ''మొండికేస్తే అందరం కలసి నూతిలో దూకుతాం'' అన్నారు. ఆయన ఏమన్నా అంటే అంత పనీ చేస్తారు. 'మాట వరుసకి మాటలు' అనేవి ఉండవు. ఈ రోజులలో ఆడపిల్లలే ఇంట్లోంచి బయటకొచ్చి నచ్చిన వాడితో వెళ్ళిపోతున్నారు. తల్లితండ్రులకు వ్యతిరేకంగా 'ప్రెస్' ముందు మాట్లాడుతున్నారు. అప్పట్లో మగపిల్లలు కూడా ఇంట్లో తండ్రికి ఎదురు చెప్పే ధైర్యం తక్కువే. నేను సాహసం చెయ్యలేకపోయాను.

నాన్నగారు కాత్యాయని ఎడ్రస్ కనుక్కొనీ మరీ వాళ్ళ ఇంటికి వెళ్ళి నా పెళ్ళి శుభలేఖ ఇచ్చి వచ్చారు. వాళ్ళ నాన్నగారు తెలుసట. ఆయనకీ ఈయన అంటే గౌరవం కూడాను. పెళ్ళికి ముందు ఒకసారి బజార్లో అనుకోకుండా ఆ కుటుంబం ఎదురు పడింది. మా ప్రేమ విషయం తెలియని కాత్యాయని నాన్నగారు నన్ను అభినందించారు. కాత్యాయని నాకేసి చూసిన చూపులు ఇప్పటికీ మర్చిపోలేను. తరువాత ఆమె వేరే పెళ్ళి చేసుకొని వెళ్ళిపోయింది. అప్పుడే నేనొక నిర్ణయం తీసుకొన్నాను. నా పిల్లలు 'ప్రేమ' అంటే అడ్డు రాకూడదని...''

గొంతు బొంగురు పోవడంతో మిత్రుడు రమణారావు దగ్గర వెళ్ళబోసుకుంటున్న తన వేదనని కాస్త ఆపి మంచినీళ్ళు త్రాగాడు శంకరరావు. ఒక్కక్షణం ఆగి ''కానీ... నా కొడుకేమిట్రా ఇలా తయారయ్యాడు. ప్రేమించానంటాడు... ఆ అమ్మాయితో పెళ్ళి చేస్తానంటే పెళ్ళి వద్దంటాడు. పెళ్ళి పెటాకులు లేకుండా కలిసి కొంతకాలం ఉంటారట. ఏదేదో చెత్త సంస్కృతి గురించి చెబుతాడు'' అంటూ వాపోయాడు.

ఏం చెప్పాలో తోచలేదు రమణారావుకి. శంకర్రావు కొడుకు కుమార్ ప్రేమ విషయం తెలుసు. శంకర్రావు పెళ్ళికి సుముఖంగానే ఉన్నాడు. కానీ కుమార్ పెళ్ళి చేసుకోనంటున్నాడు. కొంతకాలం ఇద్దరూ కలిసి జీవించి అప్పటికి ఇద్దరికీ ఒకరంటే ఒకరికి గురి కుదిరితే అప్పుడు పెళ్ళి చేసుకొంటారట. అలాంటి సంస్కృతి విదేశాలలో ఉన్నదని విన్నాడు. గ్లోబలైజేషన్ పుణ్యమా అని ఇక్కడికీ దిగుమతి అవుతోందన్నమాట అనుకొన్నాడు. పైకి మాత్రం ''ఏదో కుర్రతనం ఆవేశం ఎక్కువ. ఆలోచన తక్కువ. నీ తండ్రి ప్రేమ పెళ్ళిళ్ళు ఒప్పుకోని కాలంలో నీవు ప్రేమలో పడ్డావు. నీవు ప్రేమలను అంగీకరించే కాలం వచ్చేసరికి నీ కొడుకు ఇంకో అడుగు ముందుకేసాడు'' అన్నాడు సాలోచనగా.

''నిజమే... నేను ప్రేమలను అంగీకరించటంలో తప్పేముంది. కానీ పెళ్ళి లేకుండా సహజీవనం చేస్తానంటే హర్షించాలా'' అడిగాడు శంకర్రావు.

''నువ్వు అంగీకరించిన 'ప్రేమలను' నీ తండ్రి తప్పు పట్టలేదా?'' రమణారావు అన్నాడు.

''లాజికల్‌గా మాట్లాడొద్దు. ప్రేమ తప్పు కాదు. కానీ ఇది తప్పు. నేను మా నాన్నలాగ మూర్ఖంగా లేను... అలాగని ఇలా బరితెగిస్తానంటే ఒప్పుకోవాలా? నీకు నా పరిస్థితి ఎదురుకాలేదు కాబట్టి కూల్‌గా ఆర్గ్యుమెంట్ చేసి మాట్లాడుతున్నావు గానీ'' అనేసి మాట్లాడలేకపోయాడు శంకర్రావు. గొంతు బొంగురు పోగా

''ఓ.కే. కూల్ డౌను. నేను నీ బాధను అర్థం చేసుకున్నాను. కానీ కుమార్‌కి ఎలా చెప్పడమో అని ఆలోచిస్తున్నాను. నేను తయారవ్వాలంటే ముందు నీ ఆవేదనంతా తెలియాలిగా... అందుకే ఈ చర్చ'' నేను కుమార్‌కి నచ్చచెబుతాను. వస్తాను'' అంటూ లేచాడు రమణారావు.

***

తండ్రిమీద కసికొద్దీ కొడుక్కి 'ప్రేమ్ కుమార్' అని పేరు పెట్టుకున్నాడు శంకర్రావు. మనవడికి తన పేరు పెడతాడని ఆశించిన శంకర్రావు తండ్రి హతాశుడైనా పోనీలే పేరేదేముంది... పెళ్ళి విషయంలో నాకు గౌరవం ఇచ్చాడు చాలు అని సర్దుకున్నాడు. శంకర్రావు తన కొడుకుకి ఎంతో స్వేచ్ఛనిచ్చి మిత్రుడిలా పెంచాడు కానీ... కుమార్, తను ప్రేమించిన ఆమెతో కొంతకాలం కలిసి జీవించాక ఆపై పెళ్ళి చేసుకొంటానన్నాడు.

ప్రేమకుమార్ రమణారావుని బాబాయ్ అని పిలుస్తాడు.

''నీతో మాట్లాడాలి... ఓసారి మా ఇంటికొస్తావా'' అని రమణారావు పిలిచినప్పుడు 'అలాగే' అన్నాడు కుమార్. అతనికీ తెలుసు ఎందుకు రమ్మంటున్నాడో... ఏం మాట్లాడతాడో... చెప్పినట్లుగానే ఆ సాయంత్రం 'బాబాయి' ఇంటికెళ్ళాడు కుమార్.


***

తిన్నగా విషయానికొచ్చేసాడు రమణారావు. ''చూడు కుమార్! మీ నాన్న నిన్ను ఓ మిత్రుడిగా పెంచాడు. అంత స్వేచ్ఛను దుర్వినియోగం చేయడం తగదు. మీ ఇద్దరికీ పెళ్ళి చేసేస్తానంటున్నాడుగా. హాయిగా పెళ్ళి చేసుకోకుండా ఈ పెళ్ళికి ముందు 'సహజీవనం' ఏమిటి? నలుగురు ఏమనుకొంటారో ఆలోచించు'' అన్నాడు.

''నాకు తెలుసు బాబాయి. మేం పెళ్ళి చేసుకొంటాం... పెళ్ళికి ముందు జస్ట్ కొంతకాలం కలిసి ఉంటాం... 'ఒకరికొకరు'గా బ్రతకగలం అని నమ్మకం కుదిరితే పెళ్ళి చేసుకుంటాం''

''విదేశాలలో డేటింగ్ అంటారు. అలాగా?'' అడిగాడు రమణారావు.

''అటువంటిదే అనుకో... దీనినేమంటారో తెలియదు గాని మా ఉద్దేశం మాత్రం ఒకరినొకరు సంపూర్ణంగా అర్థం చేసుకొన్న తరువాతే పెళ్ళి చేసుకోవాలని... అంతే'' వివరించాడు కుమార్.



''ఒకరినొకరు అర్థం చేసుకోవడానికిదా పద్ధతి... ఓ గంట... లేదా రోజూ ఓ గంట మీ ఇంటిలోనో లేదా వాళ్ళింటిలోనో లేదా ఏ పార్కులోనో మనసువిప్పి మాట్లాడుకొంటాం అంటే ఎవరికీ అభ్యంతరాలుండవు.. కాని ఇలా కలిసి జీవిస్తామంటే బావుంటుందా చెప్పు... సరే! ఇంత వరకు వచ్చింది కాబట్టి చెబుతున్నాను. మీ ఇద్దరూ మనసు విప్పి మాట్లాడుకోవడానికైనా హోటల్ రూం తీసుకొన్నారంటే వ్యభిచారం నేరం క్రింద అరెస్ట్ చెయ్యొచ్చు... బయట మీ 'సహజీవనం' లా దృష్టిలో ఎలా పరిగణించబడుతుందో తెలియదు కానీ సమాజం మాత్రం ఇది ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి కనదు. ఒకరినొకరు 'ఉంచు' కొన్నారంటుంది'' ఆవేశంగా అన్నాడు రమణారావు.

''సమాజం గురించి చెప్పొద్దు బాబాయ్... రోజూ కొట్టుకు చచ్చినా కలిసే ఉండాలంటుంది అది'' అన్నాడు కుమార్

''సరే! నీ మాటకే వస్తాను. కొంతకాలం కలిసి ఉంటారు. కలసి పడేసే బంధం ఏదీ లేదు కాబట్టి 'మోజు' తీర్చుకొని విడిపోయే ప్రమాదం ఉంది కదా ఈ పద్ధతిలో'' రెట్టించాడు రమణారావు.

''అర్థమైంది బాబాయ్. మా 'సహజీవనం' ప్రపోజల్‌లో సెక్స్ పాత్ర లేదు. మా మధ్య శారీరక సంబంధం వుండదు. సరే బాబాయ్... మీరు ఏమనుకొన్నా నేనొక సంగతి అడిగి తీరతాను. మీ ఇన్నేళ్ళ కాపురంలో పిన్నిమీద మోజు తీరిపోయినా వివాహబంధం, పిల్లల బాధ్యతలు ఉన్నాయి కాబట్టి కలిసి ఉంటున్నారంటే ఎలా ఉంటుంది? కలిసి కాపురం ఎందువలన ఎందుకోసం చేస్తున్నారు? పిల్లలకోసమో లేదా సమాజానికి భయపడో చేస్తున్న జంటలు ఎన్ని లేవు. కట్టిపడేస్తున్న అంశం... ఒకరిమీద ఉన్న ప్రేమో... లేదా నమ్మకమో అయ్యుంటే ఎంత బాగుంటుంది?'' తను ఎంచుకొన్న సహజీవనం పద్ధతిని సమర్ధించటం మొదలు పెట్టాడు కుమార్.

''నువ్వు చెప్పింది సిద్ధాంత ప్రకారం బాగానే ఉంటుంది... కాని ఆచరణలో మాత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకొంటున్న మన వివాహ బంధం... కుటుంబ వ్యవస్థలను మించినది ఎక్కడా లేదు. మొగుడు గుర్రు పెడతాడనో పెళ్ళాం చిర్రుబుర్రులంటుందనో విడాకులు తీసుకోవడం మొదలు పెడితే పెళ్ళిళ్ళన్నీ 'మూన్నాళ్ళ ముచ్చట్లే' అవుతాయి. నూరేళ్ళ పంట మన సంస్కృతిలోనే సాధ్యం'' తన వాదన వినిపించాడు రమణారావు.

''నేనూ కాదనటంలేదు. మేము సహజీవనం కొంతకాలం చేద్దామనుకొనేది విడిపోవడానికి కాదు. విడిపోని బంధంగా ఉండటానికి. ఎన్నో కుటుంబాలను, భార్యాభర్తల ప్రవర్తనను చూసిన మీదట తీసుకొన్న నిర్ణయమిది'' అన్నాడు కుమార్.

''ఎంతమందిని చూశావు? ఏం పరిశీలించావు?'' అడిగాడు రమణారావు.

''చాలా కాపురాలను పరిశీలించాను బాబాయి. చాలా చోట్ల ఇద్దరు బద్ధశత్రువులు జీవితాంతం ఒకే కప్పు క్రింద బ్రతకాలని ఏ న్యాయమూర్తో శిక్షను విధిస్తే అమలు పరుస్తున్న చందాన సాగుతున్నాయి చాలా కాపురాలు. ఆడదాన్ని వంటింటి కుందేలు క్రింద జమకట్టి 'నీ మొహం నీకేమీ తెలియదు' అని అన్ని నిర్ణయాలు ఏకపక్షంగా తీసుకొంటూ జులుం చెలాయించే మొగుళ్ళను చూసాను. మొగుడిని ఓ వెర్రివెంగళప్పను చేసి అన్ని విషయాలలోనూ పెత్తనం చెలాయించే 'సూర్యాకాంతా'లను చూశాను. ఏమాత్రం తేడాలొచ్చినా అటు ఇటు ఏడు తరాల వాళ్ళని దెప్పే భార్యలను చూశాను. పగలంతా చిర్రుబుర్రులాడుకొని రాత్రి మంచాన్ని కిర్రుకిర్రుమనిపించి మరలా తెల్లారగానే చిర్రుబుర్రులాడే ఆలుమగల ప్రవర్తన ఎంత హాస్యాస్పదం? మొక్కుబడి సంసారాలు... సరసాలు... అన్నింటినీ చూశాను. కేవలం పెళ్ళైన క్రొత్తలో చూపించే పరస్పర ఆప్యాయతలు, అవగాహనలు కలకాలం ఎందుకు ఉండవు? కారణం ఒక్కటే. పెద్దలు కుదర్చిన పెళ్లిలో అయితే పెళ్ళి చూపులలో ఓ పదినిముషాలు చూసుకొంటారు ఒకరినొకరు. బాహ్యరూపం అమ్మాయికి అబ్బాయికి, ఆస్తిపాస్తులు, జాతకాలు, కుటుంబ గౌరవం, కట్న కానుకలు... పెద్దలకి ప్రాతిపదికలవుతాయి. ఇవేవీ 'ధోరణి'ని తెలుపవు. ప్రేమ వివాహాలలో కూడా ఎక్కడో కాలేజీలలోనో మరెక్కడో పరిచయం ఏర్పడుతుంది. స్నేహం... ప్రేమ తరువాత మెట్లు. ప్రేమికులు కూడా రోజూ కలుసుకొనే అవకాశం ఎక్కువగా ఉండదు. ఉన్నా... కలుసుకొన్నా ఆ కొంతసేపూ ఎవరూ చూడటం లేదు కదా అనుకుంటూ మాట్లాడుకొంటారు. ఆకర్షణ డామినేషనే ఎక్కువగా ఉంటుంది. అభిరుచులు కలవొచ్చు. అభిరుచులు అంటే ఇష్టాలు... ఒకటిగానే ఉండొచ్చు. ఇద్దరికీ ఇష్టమైన రంగులు, పుస్తకాలు, పాటలు, సినిమాలు, నటులు ఒకటే అయినంతమాత్రాన అంతే సరిపోతుందనుకోవటం పొరబాటు. అసలు నైజం, ధోరణులు 'ఒత్తిడి'లోనే వెల్లడవుతాయి. రహస్యంగా పార్కులో కలుసుకొన్నప్పుడు కలిగే ఒత్తిడి హాయిగానే ఉంటుంది. కాని దైనందిన వ్యవహారాలలోకలిగే ఒత్తిడి ఒకరిపట్ల ఒకరికి ఎంత అభిమానం, గౌరవం ఉన్నాయనే విషయాన్ని తెలియజేస్తుంది.

ఎన్ని కాపురాలను గమనించావని నన్ను అడిగావు.. కొంతకాలం క్రితం మా అమ్మ నాన్నగార్లు ఊరు వెళ్ళినప్పుడు నన్ను హోటల్లో ఏం ఉంటావులే మా ఇంటికొచ్చేయ్ అని పిలిచావు గుర్తుందా బాబాయి. ఓ మూడు రోజులు మీ ఇంట్లో ఉన్నాను. మీ ఇద్దరి సంభాషణలు ఎలా ఉండేవి? ఉదయాన్నే పేపరు చదువుతూ 'ఒసేయ్ కాఫీ' అని పిన్నిని పిలుస్తావు. కాస్త లేటయితే చాలు మూడ్ చెడిపోతుంది. 'ఎక్కడ చచ్చావే.. కాస్త


RONALD GRAPHICS
DEALS/MFRS:- WEB OFFSET MACHINERY PARTS
We provide from a pin to a Cylinder for a full Machine Unit, Replacement of Indian Made web offset Machine.
Electrical / Mechanical / Pneumatic / Timer Belts / Under Lay Packing
SPARE PARTS OF FOLLOWING WEB OFFSET MACHINE
- News Line - 30 / 45
- Manuline / Coroset
- Orient Excel. Orient - 36000
- Web King / Bandhu / Naph
- Mitsubishi / KBA
- Imported Manila Paper / Astolan Sheet / Poly Pack (0.01 MM to 0.45 MM)
- Blanket Barring all Type
- Star Line / City Line Hi-Line
- Orient Super / Standard / Orient 45000
- Fast - 200 / 300 / Gemini
- Komori / Harrise / Goss
- Blanket Under Lay Packing
- Rubber Blanket:- Bootcher / Cow / Vulcan / Garfity / Day International & all Make

SERVICE & ACTIVITIES
- Supply of Quality & Genuine Spare Parts for Indian Make Web Offset Machine.
- Some Consumable Spares for imported Machine Like Komori / Goss / Mitsubishi / KBA & all
- Also Capable of Developing New Spares Parts or an Old Samples for Perfect Matching.
- Manufacture of all Type of Cutting Knife / Gripper Blade (PU Coating / Plazma Coating) Slitter Knife / Foam Bar / Elastic Strip / Cutting Rubber (PU) for Imported Heat set / Cold Set Machine.
- Consulting on web Offset Machine.
- Sale & Purchase of Second Hand Web Offset Machine.
- Maintenance, Servicing, Overhauling and Installation of Indian make web offset Machinery by our Experienced Engineers.
- Also Sale of New Web Offset Machine.
- New Sheet Feed Machine Sale

Office: 1-50, Arya Samaj Road, Uttam Nagar, New Delhi - 110059 (INDIA)
Ph: 011-65656930, 45026526, Fax: 011-25116930, Mob: 09212228045, 09868523701, 09212228049
E-mail: ronaldgraphics@hotmail.com, sales@ronaldgraphics.com, Website: www.ronaldgraphics.com

కాఫీ నా మొహాన కొట్టేదేమన్నా ఉందా' అంటూ రకరకాల విశేషణాలని జోడించి వదులుతావు. క్రొత్తగా విన్నవాళ్ళెవరైనా, అనుభవజ్ఞులు తప్పించి అవి ముప్పై ఏళ్ళగా కలసి కాపురం చేస్తున్న వ్యక్తి నుద్దేశించినవని అనుకోరు. అఫ్ కోర్స్ పిన్ని కూడా తక్కువ తినలేదనుకో. 'పడినంత సేపు పడి ఇక్కడ గ్లాసు అక్కడ పెట్టరు. ఏ పనీ చేతగాదు. అయితే వళ్ళోపెట్టనా దళ్ళోపెట్టనా వ్యవహారం... నామీద నోరు పారేసుకోమంటే మాత్రం రెడీ. నేను కాబట్టి వేగుతున్నాను. అయినా నా కర్మ. గిరి బావని చేసుకునుంటే ఎంత బాగుణ్ణ. ఇంక సహించేది లేదు... ఆదివారం వచ్చిందంటే చాలు పారాయణం మొదలు పెడతారు. ఈసారి ఎవరన్నా వచ్చేరంటే 'చీపురు కట్ట పట్టుకుంటాను' ఇలా సాగుతుంది పిన్ని రిటార్ట్. మీ జంట అనే కాదు... దాదాపు మీ తరం వాళ్ళు అంతా ఇలాగే ఉన్నారు. ఏమాత్రం అసహనం, చికాకు కలిగినా అసలు నిన్ను చేసుకోకుండా ఉంటే బావుణ్ణ అని ఒకరినొకరు రోజూ అనుకొంటూ సంవత్సరాలుగా కాపురం చేస్తుంటారు. అఫ్‌కోర్స్ మీ తరంలోనే కాదు. తరువాత తరాలలోనూ పెద్ద తేడా లేదు. మీ ఇంటిపక్కనే ఉంటున్న నా కజిన్ ఆనంద్ కాపురం ఎలా ఉంది?

ఆనంద్ వాణి ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు కదా! వాళ్ళిద్దరు మా తరంలో మాకు సీనియర్లు. పైగా ప్రేమ వివాహం కూడా. అయినా మీ తరాలలో సహజంగా కనబడే దెప్పుకోవడాలు తప్పటం లేదు. ఇద్దరూ ఉద్యోగస్తులు. ఆనంద్ లేట్‌గా లేస్తాడు. అన్నింటికీ తొందరపెడతాడు. 'నేను పిల్లలకు పెట్టి క్యారియర్లు కట్టి మీకు పెట్టి నేను తిని తెమిలి ఆఫీసుకెళ్ళాలి. ఆఫీసు కెళ్ళేది మీరొక్కరే అన్నట్లు మాట్లాడతారేం? ఏ పనిలోనూ సహాయం చెయ్యరు గానీ.. సాయంత్రం తొందరగా ఇంటికొచ్చి పిల్లలకు కావలసినవి చూసి వంట చేసి కాస్త రిలాక్స్ అవుదామనుకొని కాస్త టీ.వీ. పెడితే మీరు ఆఫీసు నుంచి తిన్నగా ఇంటికి రాకుండా ఫ్రెండ్స్‌తో కాలక్షేపం చేసి మీ బడలికను తీర్చుకొని, ఇంటికొచ్చి నేను అప్పుడే పెట్టిన ఛానెళ్ళమీద కామెంట్స్ చేస్తూ పిల్లలున్నారన్న జ్ఞానం కూడా లేకుండా 'ఎఫ్'టీవీలు, 'వీ' టీవీలు పెట్టుకు కూర్చుంటారు. ఛీ...ఛీ.. ఏం మనిషో' అంటుంది వాణి. ఇదీ ఆ ఇంట్లో వరస.

ఛ.. ఛ సఖ్యతే ఎక్కడా కనబడదు. ఒకరినొకరు అర్థం చేసుకోకుండా పెళ్ళి చేసుకొంటే ఇలాగే ఉంటుంది'' అంటూ తన పరిశీలన సారాన్ని వివరించాడు కుమార్.

అంతా విని పక్కున నవ్వాడు రమణారావు. కుమార్‌కు కోపం వచ్చింది. ''అంతే బాబాయి మన జీవితాలను విశ్లేషిస్తే నవ్వులాటగానే ఉంటుంది. చూసినవాడు నవ్వుకొనేటట్లుగా సాగిస్తున్నాం మన కాపురాలను'' అన్నాడు.

రమణారావు కొంచెం సీరియస్‌గా ముఖం పెట్టి

''నువ్వు చెప్పిందేమీ కాదనను. నిజమే కానీ మన అసహనాన్ని, చికాకులని దిగమ్రింగుకోకూడదంటారు. వెలిబుచ్చితే కొంత రిలీఫ్ లభిస్తుందిగా'' అన్నాడు.

''అందుకు గాను బాబాయి కొన్నేళ్లుగా మనతో కాపురం చేస్తున్న వ్యక్తి మీదే మన అసహనాన్ని చూపాలా? అంటే ఆ వ్యక్తి మీద అనురాగం లేనట్లే కదా'' తన పాయింట్‌ని నొక్కి చెప్పాడు కుమార్.

''అనురాగం లేకపోవడమో, మోజు తీరిపోవడమో కాదు కానీ... కొంత నిగ్రహం పాటించడం ఇద్దరికీ మంచిది. నేను మీ పిన్నిని తిట్టినప్పుడల్లా ఎందుకు తిట్టానురా అనుకొంటూ ఉంటాను. తనూ అంతే. కానీ ఎంత అర్థం చేసుకున్న మనిషయినా.. రకరకాల సమస్యలతో ఒత్తిడిలతో కూడుకున్న జీవితంలో నూటికి నూరుశాతం సరితూగ గలగడం అసాధ్యం. విదేశాలలో ఒక్కొకరూ అనేకసార్లు విడిపోతుంటారు. మూడు నాలుగు పెళ్ళిళ్ళు చేసుకుంటారు. తన ఏడవ పెళ్ళికి అయిదవ భర్త సారథైతే, నాలుగో భర్త ముఖ్య అతిథిగా వస్తాడు. ఒకరితో సరిపడక ఇంకొకరిని కట్టుకున్నారంటే ఆ ఇంకొకరిలో తనకు కావలసిన లక్షణాలు ఉన్నాయనుకొనే కదా చేపట్టింది. కొంతకాలానికి ఆ వ్యక్తినుంచి కూడా ఎందుకు విడిపోవలసి వస్తుంది? అంటే సంపూర్ణంగా సరిపడే వ్యక్తి దొరకలేదనేగా. ఇన్ని కట్టుబాట్లు లేని ఫ్రీ సొసైటీలలోనే పెర్‌ఫెక్ట్ మ్యాచింగ్ సాధ్యమవటం లేదు. ఇక్కడ ఎలా సాధ్యపడుతుంది? ఆ విషయాన్ని గ్రహించబట్టే మనవాళ్ళు ఎంతో కట్టుదిట్టమైన వివాహ వ్యవస్థను ఏర్పర్చారు. ప్రతీ చిన్న విషయానికి లేదా తన తోడులో తనకి సరిపడని అంశం కనిపించినపుడు అసంతృప్తిని, చికాకు పడటంలోనో, దెప్పుకోవడం ద్వారానో వెలిబుచ్చాలి కానీ విడిపోకూడదనే అంతరార్థం ఈ కట్టుబాట్ల వెనకాల ఉంది. అయితే నువ్వు చెప్పినట్లుగా సందు దొరికినప్పుడల్లా భాగస్వామిని ఆడిపోసుకోవటం తప్పని నేనూ ఒప్పుకుంటాను. కాని నువ్వు ఊహిస్తున్న సీరియస్‌నెస్ ఆ తిట్ల వెనకాల ఉండదు. ఏదో అలా అనేస్తూ ఉంటాం'' సంజాయిషీ ఇచ్చాడు రమణారావు. వెంటనే అందుకొని ''నీ సహజీవన కార్యక్రమంలో ఆ లోపాలని అధిగమిస్తా అని ఎలా అనుకుంటున్నావు'' అని అడిగాడు రమణారావు.

''చెప్పానుగా బాబాయి.. పార్క్‌లో ఓ గంట ప్రియమైన వాళ్ళతో గడిపినప్పుడు ప్రపంచం అంతా అందంగానే ఉంటుంది. ఆ మైకంలో ఒకరి లోపాలు ఒకరికి కనబడవు. ఒక గంట గడిపితే కలిగే మాధుర్యం ఒక రోజు గడిపితే కలుగక పోవచ్చు. అదే ప్రేమ స్థాయిని జీవితాంతం చూపాలంటే సాధ్యం కాదని ఎన్నో సంసారాలు ఋజువు చేస్తున్నాయి. రేపు మేం కూడా ఒకరినొకరు తిట్టుకుంటూ దెప్పుకుంటూ బ్రతకు తామా అని అనుమానం వస్తోంది. ఆ అనుమానం తీర్చుకోవాలంటే కొన్ని రోజులపాటు ఒకేచోట గడిపి చూద్దాం అనుకొంటున్నాం'' అన్నాడు

గుంభనంగా నవ్వుతూ రమణారావు ''సఖ్యంగా గడపడం మీ ఇద్దరికీ పెళ్ళికి ముందు సాధ్యపడొచ్చు. పెళ్ళి తరువాత సాధ్యపడుతుందా అని నా అనుమానం''

''అదేమిటి బాబాయి... అందుకే గదా మా తాపత్రయం. రిహార్సల్ లాంటిది మా సహజీవన కార్యక్రమం'' అడిగాడు కుమార్.

## అశ్రు జలజాతం




బోర్లాపడిన
కాలం
తిరగబడింది
మౌనం ముద్ద
మైనంలా
కరిగింది
కన్నీరయింది!
కన్నీటి కలువ
కళ్లు విప్పి
కొలను
విరిసేనా!
అతివల
అశ్రు జలజాతం
విరిసేనా
రంగు రంగుల
సరసి
మెరిసేనా!
దేవుడు పదిలం
దేవతార్చన పేటికలో
పదిలం పదిలం
మరీ పదిలం
ఢిల్లీ సదనంలో
రాజ్యాంగ నియమం
చాచిన చేయీ
చూపుడు వేలు
స్థిరం స్థిరం
సుస్థిరమేనా!!

-చాగంటి తులసి

సెల్: 99633 77672

"నీ సహజీవనం ఆలోచనలలో సెక్స్ లేదం టున్నావు కదా! ఇద్దరి మధ్యా సెక్స్ లేనప్పుడు ఆకర్షణస్థాయి, ఇద్దరిమధ్యా ఉండే 'ఇది' యొక్క స్థాయి ఎక్కువగానే ఉంటుంది. అప్పుడు ఎటు వంటి పరిస్థితి ఎదురైనా సర్దుకుపోతారు. ఆ మోజు తీరిన తరువాత లేదా తగ్గిన తరువాత ఎంత ఒద్దికగా ఉంటారు అనేది నీ 'సహజీవనం' నీకు చెప్పదు. ఏమంటావు?''

"నిజమే బాబాయి. కాని దాంపత్యాన్ని నిర్దే శించేది మానసిక బంధమా, శారీరక బంధమా... కట్టి పడేసే శక్తి దేనికుంది?'' అడిగాడు కుమార్.

నవ్వాడు రమణారావు. వాదనలో మొదటి సారిగా కుమార్ ఒక మెట్టు తగ్గినట్లు అనిపించి తన అనుభవాన్ని, పెద్దరికాన్ని జోడించి చెప్పాడు "సమస్త ప్రాణులకూ అవసరమైన నాలుగు విష యాలలో సెక్స్ ఉంది. అవి 'ఆహారం, నిద్ర, భయం, మైథునం' మానసిక బంధం గొప్పదే కాని శారీరక బంధం విలువ తక్కువదేం కాదు. మానసిక, శారీరక ఆరోగ్యాన్ని సంరక్షించగల శక్తి దీనికుంది. ఒకరిమీద ప్రేమని నిలిపే అంశాలలో వారు గడిపిన మధుర క్షణాల పాత్ర ఎంతో ఉంటుంది. ఆ మాధుర్యాన్ని రుచి చూడక ముందు భాగస్వామిపై ఉండే ఆసక్తి తరువాత తగ్గే ప్రమాదముందిగా. కాబట్టి నీ సహజీవనం ప్రయోగం సంపూర్ణం కానేకాదు. సహజీవనంలో శారీరక బంధం పెట్టుకుంటే తరువాత ఏ కారణా లవల్లనైనా పెళ్ళి చేసుకోకపోతే ఇద్దరూ, ముఖ్యంగా ఆ అమ్మాయి ఎన్నో ఇబ్బందుల నెదు ర్కోవలసి వస్తుంది. మీ ఉద్దేశం ఒకరినొకరం పూర్తిగా అర్థం చేసుకోవడం. పెళ్ళయ్యాక కాపు రంలో ఏమైనా బేదాభిప్రాయాలొచ్చినప్పుడు లేదా నువ్వు చెబుతున్న ఒత్తిడి పరిస్థితులెదురైన ప్పుడు మాలాగా ఒకరినొకరు దెప్పుకోకుండా సఖ్యంగా ఉంటూ సామరస్యధోరణిలో సమ స్యను విశ్లేషించుకొని పరిష్కారం కోసం వెద కటం. అంతేకానీ మాలాగా ఉండకూడదని నీ అభిమతం బాగుంది. కాని నీ సహజీవనం ప్రయోగం సంపూర్ణం కాదు కాబట్టి మానుకొంటే మంచిది. 'సంఘం' కూడా ఆమోదించదు. నిజమే! మా సంసారాలను విశ్లేషించుకొంటే మేం కూర్చుని కబుర్లాడుకోవడం కన్నా తిట్టుకోవడం, దెప్పుకోవడం ఎక్కువగా ఉన్నాయన్న మాట నిజం. ఇక మీదట అనవసరంగా మే ఇద్దరం ఒక రిమీద ఒకరు నోరు పారేసుకోమని హామీనిస్తు న్నాను. నేనే కాదు... మీ అమ్మానాన్న, ఆనంద్ వాణీలు కూడా అలా అని హామీనిస్తారు. రండర్రా'' అని లోపలి గదిలోకి వినబడేటట్లు పిలిచాడు.

లోపలినుంచి వచ్చిన తల్లిదండ్రులను, ఆనంద్ వాణీలను చూసి బిత్తరపోయాడు కుమార్. కుమార్ ఆశ్చర్యాన్ని చూసి రమణారావు "అసలు నీ సహజీవన నిర్ణయం ఎందుకు తీసుకొ న్నావో తెలుసుకోమని చెప్పి వీళ్ళని లోపల గదిలో ఉండమని నేనే చెప్పానురా. నిజంగా మా కళ్లు తెరింపిచావు. ఏమంటావురా శంకర్'' అన్నాడు

తమ సంసారాలమీద కొడుకు చేసిన వ్యాఖ్య లకు బదులు లేదు శంకర్రావు దగ్గర. అందుకే ఏమీ మాట్లాడలేకపోయాడు. ఆనంద్ మాత్రం "నిజంరా కుమార్! తన అక్కసును, అకారణంగా భరిస్తోంది కదాని భాగస్వామిపై చూపించడం అనుచితం. ఇక మీదట చూస్తావుగా ఎంత సఖ్యంగా ఉంటామో'' అన్నాడు.

కుమార్‌కి కొంచెం సిగ్గుగా కూడా ఉంది. అది గమనించిన రమణారావు "పెళ్ళిళ్ళు స్వర్గంలో జరగుతాయంటారు కదా! ఇందులో ఎంతో విశే షార్థం ఉంది. నీ భాగస్వామిని నిర్ణయించేది నువ్వు కాదు భగవంతుడని. ఎవరికి ఎవరితో ముడిపెట్టి ఉందో? ఇద్దరి ధోరణులు ఒకేలా ఉంటే... ఇద్దరూ అతిగా స్పందించేవారూ లేదా అసలు స్పందన లేనివారూ, ఇద్దరు అతిభయ స్తులూ, గడుసుపిండాలు, అమాయకులూ, ఇలా ఇద్దరి తత్వమూ ఒకేలా ఉంటే కూడా సంసారం సజావుగా ఉండదు. విభిన్న మనస్తత్వాలు ఉన్న ప్పుడే 'సమతుల్యత' ఉంటుంది. అందుకే అలా ముడి పెడుతూ ఉంటాడు. అంతేకాదు నూటికి నూరుశాతం అన్నీ కలవటం అసంభవం కూడా. ఎందుకు నీలోని ఎడమభాగం కుడి భాగాలకే మ్యాచింగ్ కుదరదు. సర్దుబాటు ధోరణి ఉండాలి. ఒకరు రెచ్చిపోయినపుడు మరొకరు సంయమనం పాటించగలిగితే సమస్య తొందరగా ముగు స్తుంది. పరీక్ష కోసం 'సహజీవనం' ఎంతకాలం చేసినా అసలు ఫలితం రాదు. ఎందుకంటే మీ ఉద్దేశం, లక్ష్యం మీకు గుర్తుండే ఉంటాయి దానితో మీరు కూడా నియంత్రణలోనే ఉంటారు. కాబట్టి ఆ ఆలోచన విరమించుకోండి. ప్రపంచ నీరాజనా లందుకొంటున్న మన వివాహ వ్యవస్థలోకి అడు గుపెట్టండి. ఇద్దరూ తెలివైనవాళ్ళు... అందు లోనూ దాంపత్యం మీద ఆకళింపు కలిగినవాళ్ళు. మీరు ఖచ్చితంగా ఆదర్శప్రాయమైన దంపతుల వుతారు. చక్కగా పెళ్ళి చేసుకొని సహజీవనాన్ని ప్రారంభించండి, ఒకరికోసం ఒకరుగా ఒకరిలో ఒకరుగా ఈ 'డేటింగ్ సంస్కృతి' మనది కాదు. మనకి పనికి రాదు. ఏమంటావు?'' అన్నాడు

ఆలోచిస్తున్నట్లుగా తల పంకించాడు ప్రేమ కుమార్.

★

రచయిత సెల్ : **9246320024**

## డబ్బులు కాసే చెట్టు!

ఉదయాన్నే మీరు రోడ్డు పక్కన నడుచు కుంటూ వెడుతూంటే చెట్టు నిండా నోట్లు కనపడి తే...ఎలా అనిపిస్తుంది? ముందు కొద్దిగా కంగారు అనిపించినా ఆ తరవాత చాలా సంతోషం కలిగి కోసేసుకోవాలని అనిపిస్తుంది కదూ! ఇదేదో చందమామ కథలోని మాయాజా లంలా అనిపించడం లేదూ? ఎక్కడైనా చెట్లకి డబ్బులు కాస్తాయా? అన్న అనుమానం కలుగు తోంది కదూ...మీకా అనుమానం అక్కర్లేదు. నిజంగా జరిగిన సంఘటన ఇది...

సిడ్నీలోని ఓ పార్క్‌లో తెల్లవారుజామున వాకింగ్ చేసే వాళ్ళకి, జాగింగ్ చేసేవాళ్ళకి ఓ వింత దృశ్యం కనపడింది. ఓ చెట్టు నిండా డాలర్ నోట్లు వేలాడుతూ కనపడ్డాయి. మొదట్లో చాలా మంది ఈ చెట్టు గురించీ, డాలర్ల గురించి పట్టిం చుకోలేదు. కామ్‌గా నడుచుకుంటూ వెళ్ళిపో యారు. ఆ తరువాత కొంత మంది జాగర్స్ దృష్టి వీటి మీద పడింది. వాటిని పరిశీలించారు. అయితే వాటిని కోసుకోవడానికి మాత్రం ఎవరూ ప్రయత్నించలేదట! మన దేశంలో కూడా ఇలాంటి చెట్లు అక్కడక్కడా ఉంటే ఎంత బాగుంటుందని అనుకుంటున్నారు కదా! మీ కోరిక తీరాలని ఆ భగవంతుడిని ప్రార్థించండి.

చెట్టుకి డాలర్ నోట్లు వేలాడడం, వాటిని పాదచారులు పరిశీలించడం అన్నీ వాస్తవ సంఘ టనలే అయినా...చెట్టుకి మాత్రం డాలర్లు కాయ లేదు. సిడ్నీలోని ఓ బ్యాంక్ వారు చెట్టుకి డాల ర్లను ఏర్పాటు చేసి వాటిని చూసిన వారి ఫీలిం గ్స్‌ను తమ కెమెరాల్లో బంధించారు. అసలు సంగతి అదీ!

